పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబర్ 11, 2018.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులకు సంబంధించి చంపబడిన, మానభంగం చేసిన 10 కేసుల్లో బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు నియామకం, నష్ట పరిహారం పదిహేను రోజుల్లో చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కారెం శివాజీ జిల్లా రెవెన్యూ అధికారిణిని ఆదేశించారు.

మంగళవారంనాడు జెఎన్‌టియూ అతిథి గృహంలో జిల్లా రెవెన్యూ అధికారిణితో పది కేసులు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగాలు నియామకం, నష్ట పరిహారం చెల్లింపు పై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఛైర్మన్ కారెం శివాజీ మాట్లాడుతూ ఈ పది కేసులకు సంబంధించి పదిహేను రోజుల్లో ఉద్యోగ నియామకం చేయకపోతే చర్యలు చేపడతామన్నారు. ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో చంపబడిన, మానభంగం కేసులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్, జిల్లా కలక్టర్ సమక్షంలో జిల్లా అధికారులతో సమీక్షించడం జరిగిందని, ఇంతవరకు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని కమీషన్ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇందుకు జిల్లా రెవెన్యూ అధికారి యస్‌వియస్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ఈ పది మందికి ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఆర్డీఓలతో సమీక్షించామని వారి వద్ద నుండి సమాచారం వచ్చిన వెంటనే ఉద్యోగాలు ఇస్తామని ఆమె తెలిపారు. కొప్పుల ప్రసన్న కుమార్, అమలాపురం చేగొండి భీమశంకరం ద్రాక్షారామంకు చెందిన వారికి ఒక వారం రోజుల్లో ఉద్యోగ నియామకాలతో పాటు నష్ట పరిహారం చెల్లించాలని డిఆర్ఓ కి ఆదేశించారు. బాధితులకు చెల్లించవలసిన నష్ట పరిహారం చెల్లింపులో అధికారులు స్పందించడం లేదని నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కమీషన్ ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కేసుల్లో నష్ట పరిహారం చెల్లించడంలో కలక్టరేట్ సి సెక్షన్ ప్రక్షాళన చేయాలని డిఆర్ఓకి ఆదేశించారు. ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామానికి చెందిన బెల్లం లక్ష్మి భర్త గడ్డియ్య 2016 సంవత్సరం, కాజులూరు మండలం తిప్పరాజుపాలెం గ్రామానికి చెందిన తలపాకుల క్రిష్ణవేణి భర్త ప్రసన్న కుమార్ 2016 సంవత్సరం, కాకినాడకు చెందిన బడుగు బాలగంగాధర్ తిలక్, జగడం రామస్వామి 2017 సంవత్సరం, కాకినాడ రూరల్ మండంలం కొవ్వాడ గ్రామానికి చెందిన లంక మరియమ్మ 2016 సంవత్సరంలోనూ, కిర్లంపూడి మండలం దివిలి గ్రామానికి చెందిన చప్పాల శివ తండ్రి రాధాకృష్ణ 2016 సంవత్సరం, రాజమహేంద్రవరానికి చెందిన దనాల రాంబాబు తండ్రి సత్యనారాయణ 2016 సంవత్సరం, చింతూరు మండలం చదలవాడ గ్రామానికి చెందిన పొడియం శంకరం తండ్రి దేవయ్య 2016 సంవత్సరం, కె.గంగవరం మండలం మసకపల్లి గ్రామానికి చెందిన పోతుల రాంబాబు 2015 వ సంవత్సరంకు సంబంధించిన కేసులకు పదిహేను రోజుల్లో పరిష్కరించాలని ఛైర్మన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి యస్‌వియస్ సుబ్బలక్ష్మి, కలక్టరేట్ పరిపాలనాధికారి జి.భీమారావు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ)